# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 13 | జూన్ | 2025 | పేజీలు: 6


## ఆన్ లైన్ గేమింగ్ రాకెట్ గుట్టు రట్టు

ఐదుగురిపై కేసు నమోదు

నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్

ప్రజల వద్ద నుండి అధిక లాభా లు అత్యాశ చూపి,

డబ్బు వ సూలు చేస్తున్న నిందితులు

ఐదు సెల్ ఫోన్లు, ఒక కారు, మూడు పుస్తకాలు స్వాధీనం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2

# రైతులపై పిడుగు పోటు

## 6 గురు అమాయక ఆదివాసి గిరిజన రైతులు మృతి

## 8 మందికి తీవ్ర గాయాలు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** కరీప్ సీజన్ ప్రారంభం కావ డం, వర్షం పుష్కలంగా కురి యడం వల్ల రైతులు ఎంతో సంబుర పడి విత్తనాలు విత్తేం దుకు పొలం బాట పట్టారు. అంతలోనే ప్రకృతి ఒక్క సారి వారి పై కన్నెర్ర చేసింది. పిడుగు రూపంలో వచ్చి కరీప్ ఆరంభం లోనే అమాయకులైన ఆదివా సి గిరిజన రైతులు ఆరుగురి ని బలి తీసుకుంది. మరో 8 మం దిని ఆసుపత్రి పాలు చేసింది.

ఆదిలాబాద్ జిల్లాలో గురువా రం మధ్యాహ్నం వివిధ ప్రాంతా ల లో పిడుగు పడి ఆరుగురు ఆదివాసి గిరిజన రైతులు మృ త్యు వాత పడ్డారు. ఆదిలాబా ద్ జిల్లా గాది గూడ, బేల మం డలాల్లో గురువారం మధ్యా హ్నం ఉరుములు మెరుపుల తో కురిసిన వర్షా లకు పిడుగు పడి ఆరుగురు ఆదివాసి గిరిజ న రైతులు మృత్యువాత పడ్డా రు.గాది గూడ మండలం పిప్రి, సౌరే గ్రామాలకు చెందిన సిడాం రాం బాయి, పెందూర్ మాధవ రావు, పెందూర్ సంజన, మం గు బీంబాయి, నలుగురు ఒకే దగ్గర మృతి చెందారు. వీరిలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెం దిన వారు ఉన్నారు. బేల మం డలంలో సంగిడి గ్రామం శివా రంలో గేడెం నందిని (45), సోన్ కాస్ట్ గ్రామ సమీపంలో కోవ సునీత (38) పిడుగు పడి మృతి చెందారు. వారంతా వారి వ్యవసాయ క్షేత్రంలో విత్త నాలు విత్తుతుండగా ఉరుము లు, మెరుపుల తో కురిసిన వర్షం తో పిడుగు పడి మృతి చెందారు. గాది గూడ సమీపం లో ఒక వ్యవసాయ క్షేత్రంలో విత్త నాలు విత్తుతుండగా ఉరుము లు మెరుపుల తో కురిసిన వర్షం తో భయ పడి అక్కడే ఉన్న ఒక గుడిసెలో తలదాచు కుంటున్న తరుణం లో ఒక్క సారిగా పిడుగు పడి ఆరుగురు అక్కడి కక్కడే మృ తి చెందారు. గాది గూడ, బేల, మండలాల లో మరో 8 మంది కి తీవ్ర గాయాలయ్యాయి. వీ రందరూ ప్రస్తుతం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికి త్సలు అందిస్తున్నారు.









### జిల్లా ప్రజలు పిడుగు పడే సమయాల్లో

## జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** కారుమబ్బులు కమ్ముకుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరు పులు వస్తున్నాయంటే పిడుగు లు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఈ పిడుగుపాటుకు ఎన్నో పశువు లు, ఎంతో మంది మనుషులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నట్లు పలు ఘటన ల ద్వారా తేట తెల్లమవుతుం దన్నారు. అసలు ఈ పిడుగు పాటు నుంచి రక్షించుకోవడం ఎలా? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుం ది? పిడుగు పడకుండా ఉం డాలంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బ యట తిరగక పోవడం మంచి దని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్ల క పోవడమే ఉత్తమమని తెలి పారు.

**పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు**

బయట ఉండకూడదు, ఉరు ములు, మెరుపులు వస్తున్న ప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. లోహపు వస్తు వులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు. చెట్ల కింద, వి ద్యుత్ స్తంభాల దగ్గర ఉండ కూడదు,పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. నీటిలో ఉండకూడదు, ఉరు ములు, మెరుపులు వస్తున్న ప్పుడు నదుల్లో, వాగుల్లో, చె రువుల్లో స్నానం చేయడం మం చిది కాదు. భూమి మీద అరి కాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి, పిడుగు ప డినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉం టుంది. ముడుచుకుని కూర్చో వాలి, మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచు కుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యు త్ ప్రభావం తక్కువగా ఉం టుంది. ల్యాండ్ ఫోన్ మాట్లా డకూడదు. సెల్ ఫోన్ వినియో గించవచ్చు (అది కూడ ఇంట్లో ఉన్నపుడు మాత్రమే). స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసి వేయాలి. షవర్ క్రింద స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వం టివి చేయకూడదు. ఇంటి త లుపులు, కిటికీల వద్ద నిలబడ కుడదు. మూసి ఉంచాలి.ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పి డుగుపాటుకు వ్యవసాయ ప నులు చేసే రైతులు, ఆరు బ యట పనిచేసే భవన కార్మికు లు, నీటి గొట్టాలు బిగించే వా రు, విద్యుత్ టవర్ల వద్ద పని చేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.



## ఇందిరమ్మ ఇండ్ల నమోదు పకడ్బందీగా చేపట్టాలి

### బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్

**బోథ్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను ఆన్లైన్ యాప్ లో పకడ్బందీగా పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని ఎంపీడీవో ఎల్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని కుచలాపూర్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం మొదలుకొని వివిధ దశల్లో పూర్తయిన పనులను ఆన్లైన్లో యాప్ ద్వారా నమోదు చేయు విధానాన్ని పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలను, అక్షాంశ రేఖాంశాలను చాలా జాగ్రత్తగా నమోదు చేయాలని, లబ్ధిదారుల యొక్క బ్యాంకు అకౌంట్ వివరాలను తప్పులు లేకుండా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అతుల్ కుమార్ , ఏ ఈ జల్బా పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరు పాల్గొన్నారు.





## పండగల పాఠశాలల
# పునః ప్రారంభం
### ఆకట్టుకునేలా పాఠశాలల అలంకరణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్12 ,( ప్రజాజ్యోతి ).** ఈ విద్యా సంవత్సరం గురువారం పాఠశాలల పునః ప్రారంభం పండగ వాతావరణాన్ని తలపించింది. నిర్మల్ జిల్లాలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు వినూత్న రీతిలో పాఠశాలలను అలంకరించి విద్యాసంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల సూచనలతో పాటు ఉపాధ్యాయుల్లో ఉన్న ఉత్సాహంతో ఆకట్టుకునేలా పాఠశాలలను అలంకరణ చేశారు. రంగురంగుల ముగ్గులు వేసి విద్యార్థులకు ఆనందం కలిగేలా ఆవరణను రూపొందించారు .మామడ మామడ మండలం కొరటికల్ పి ఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరై ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు .మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల అభ్యసన సాగాలని అభిలాషించారు. విద్యార్థులకు అవసరమైన మౌలికవస్థలను కల్పిస్తూనే నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు .ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులను ప్రోత్సహించేలా పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్పగుచ్చాలిచ్చి విద్యార్థులను ఆహ్వానించిన బాలికల హైస్కూల్
# ఉపాధ్యాయ బృందం
### బడులు పునర్ ప్రారంభం
### భారీగా నూతన ప్రైవేట్ స్కూల్స్

**ఖానాపూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు ప్రభుత్వ పాఠశాలలు గురువారం పునర్ ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల బాలికల హై స్కూల్ లో నూతన విద్యార్థులతో పాటు పాత విద్యార్థులకు పాఠశాలలోకి ఆహ్వానించారు ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లావ్యాప్తంగా ఖానాపూర్ హై స్కూల్ బాలికలు అధిక మార్కులతో తమ సత్తా చాటారు పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను భాజా భజంత్రీలతో ఘనంగా పునర్ ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని గత వారం పాటు బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు ఇదిలా ఉండగా నియోజకవర్గంలో భారీగా ప్రైవేట్ పాఠశాలలు కొత్తగా ప్రారంభించగా ఇందులో ఒక ఖానాపూర్ పట్టణంలోనే రక్ష గురుకుల్ షాహిన్ వాసవి పాఠశాలలు గురువారం ప్రారంభించారు

## అధికంగా కురుస్తాయి వర్షాలు
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి మరి
### వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 12, (ప్రజాజ్యోతి).** రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్ గుట్టు రట్టు

### ఐదుగురిపై కేసు నమోదు
### నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్
### ప్రజల వద్ద నుండి అధిక లాభా లు అత్యాశ చూపి, డబ్బు వ సూలు చేస్తున్న నిందితులు
### ఐదు సెల్ ఫోన్లు, ఒక కారు, మూడు పుస్తకాలు స్వాధీనం
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** గుట్టుచప్పుడు కాకుండా ఆన్లైన్ గేమ్ నిర్వహిస్తున్న ఆ గేమింగ్ రాకెట్ను పోలీసులు గుర్తు రట్టు చేశారు. ఐదుగురు పై కేసు నమోదు చేసి నలుగు రు మూట సభ్యులను అరెస్టు చేశారు. ప్రజలకు అధిక లాభా లు, అత్యాశచూపి, డబ్బు వ సూలు చేస్తున్న ఈ నిందితు లు. వారి నుండి ఐదు సెల్ ఫో న్లు, ఒక కారు మూడు పుస్తకా లు వారి నుండి స్వాధీనం చేసు కున్నారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో గురు వారం జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్ల డించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ మాట్లా డుతూ ఆన్ లైన్ గేమింగ్, బెట్టింగ్ ద్వారా ప్రజలు ఆర్థిక న ష్టాలకు గుర వుతారని, జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు.



**వివరాలిలా ఉన్నాయి.**

బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఆదిలా బాద్‌లోని పంచవటి హెూటల్ లో చోటు చేసుకుంది. అదే రో జున మధ్యాహ్నం 3:30 గంట లకు, పంచవటి హెూటల్‌లోని గది సంఖ్య 110లో కొంతమం ది వ్యక్తులు ఆన్లైన్ గేమ్ ఆడి అమాయకులను మోసం చేస్తు న్నారని సమాచారం అందడం తో, గది లో పోలీసు సిబ్బంది తో తనిఖీ చేయగా, గది నం.110 లో ప్రవేశించ గా, అ క్కడ ఐదుగురు వ్యక్తులు ఉ న్నారు. వారిని చూశాక ఒక వ్యక్తి అక్కడి నుండి పరార య్యాడు. మిగిలిన నలుగురు వ్యక్తులను పట్టుకుని విచారిం చగా,

**వారి విచారణలో తేలిన వివరాలు:**

ప్రకాష్ బద్దు రాథోడ్, జాధవ్ ప్రహలాద్, పంకజ్ నాందేవ్, బోంద్రే సూర్యభాన్, వారి వివ రణ ప్రకారం గోంటి రమేష్ 10- 06-2025న ప్రకాష్ బద్దు రాథోడ్‌కు ఫోన్ చేసి పంచవటి హెూ టల్‌లో ఒక గది బుక్ చేయమ ని చెప్పాడు. అలాగే ఇద్దరిని తీసుకురమ్మన్నాడు. తాను వా రి తో కలిసి వస్తానన్నాడు. దా ని ప్రకారం %ూ%-2 గది సంఖ్య 110ను 10-06-2025 న ఉద యం 10:30 గంటలకు బుక్ చే సి, %ూ-2 ,ూ%-5 హెూటల్‌కు వెళ్లి గదిలో వేచి ఉన్నారు. ఆ త ర్వాత %ూ-1,ూ%-4 అక్క డికి చే రుకున్నారు. అప్పుడే %ూ% గొంటి రమేష్ వారిని పరిచయం చేసి, అనే ఆన్ లైన్ గేమ్ గురించి వి వరించాడు.

దీనితో, %ూ%-2 నుండి %ూ%-5 వరకు ప్రతి ఒక్కరూ ₹9100/- చొప్పున ఆన్లైన్ ద్వారా వేసి, 10-06-2025న సాయంత్రం 4:00 గంటల నుండి గేమ్ ఆడటం ప్రారంభించారు. గేమ్‌లో గెలిస్తే 100 అమెరికన్ డాలర్లు లాభంగా వస్తుందని చెప్పారు. 11-06-2025న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో, వారు ఇంకా గేమ్ ఆడుతూ అమాయకులను మోసం చేస్తుండగా పోలీసులు అక్కడికి వచ్చారు. అప్పటికి %ూ%-1 అక్కడి నుండి పారిపోయాడు, మిగిలిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి %చీవఞఎవ్% పుస్తకాలు (3), సెల్‌ఫోన్లు (5), %వీఎ-04-ూవీ%-3707 నంబరు కలిగిన క్రెటా కారు (1) స్వాధీనం చేసుకున్నారు.

వారిని సాయంత్రం 5:30 గంటలకు ఆదిలాబాద్ %×% టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, %జతీ. చీశీ. 333/2025 ఖ/ూవఙ. 318 (4) దీచీూ% కింద కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ జారీ చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# అనుమతులు లేకుండా మత్తు పదార్థాలను అమ్మిన వ్యక్తి అరెస్ట్

## జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల పూర్తిస్థాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## డాక్టర్ చే ధ్రువీకరించకుండా మెడికల్ డ్రగ్స్ అమ్మిన వారిపై కఠిన చర్యలు

## నిందితుని వద్ద నుండి 3 డ్రగ్ బాటిల్స్, స్కూటీ స్వాధీనం

## మత్తు పదార్థాలను ఇతర వ్యక్తులకు అక్రమంగా ఎక్కువ ధర లకు అమ్మి, నూతన నేరానికి పాల్పడు తున్న వ్యక్తి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12,(ప్రజా జ్యోతి)** స్థానిక ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ఒక పాత్రికా సమావేశం ఏ ర్పాటు చేసి వివరాలను వెల్ల డించారు, ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ మాట్లాడుతూ అనధి కారికంగా డాక్టర్ ఇచ్చే ధ్రువీక రించకుండా మెడికల్ షాపుల నందు మెడికల్ డ్రగ్స్ అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబ డతాయని తెలిపారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించే ది శగా జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంలో బు ధవారం ఆదిలాబాద్ ఒకటవ పట్టణ ఎస్సై ఎస్. అశోక్ సిబ్బందితో 11.06.2025న సాయంత్రం 6:00 గంటల సమయంలో ఎన్టిఆర్ చౌక్ వద్ద వాహన తనిఖీ నిర్వహిం చు తుండగా, సుమారు 6:30 గంటల సమయంలో ఒక వ్యక్తి %ూ–01–జూ%–8866 నంబరు గల స్కూటీ (హెూండా డియో) పై %=ఐ% బస్ స్టాండ్ వైపు నుండి అనుమానాస్పదంగా వచ్చా డు.వాహన తనిఖీలు నిర్వ హిస్తున్న పోలీసు సిబ్బందిని చూసిన వెంటనే ఆ వ్యక్తి అక్క డినుండి తప్పించుకోడానికి ప్రయత్నించాడని, వెంటనే అ తనిని వెంబడించి పండుకు న్నారని. విచారణలో అతను తన పేరును దహికాంబ్లే వికా స్, పితా జ్ఞానేశ్వర్, వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి:తేజా మెడికల్ షాప్‌లో వర్కర్, గుడి హత్నూర్ మండలం, కొల్హారి గ్రామం, ప్రస్తుత నివాసం: వి ద్యానగర్, ఆదిలాబాద్ అని తెలిపాడు. అతను చెప్పిన ప్ర కారం, తను టర్మింన్ డ్రగ్ అమ్మేందుకు బానిసయ్యాడని, ప్లాన్ ప్రకారం ఈ రోజు సాయం త్రం 5:30 గంటల సమయంలో తేజా మెడికల్ షాప్, అనుమ తులు లేకుండా, అనధికారికం గా ఆదిలాబాద్‌లో మూడు చి న్న టెర్మిన్ డ్రగ్ బాటిళ్లు రూ. 369/–కి కొనుగోలు చేసి, వాటి ని రూ. 1500/– చొప్పున అ మ్మే ఉద్దేశ్యంతో గుడిహత్నూర్ మండలం, కొల్హారి గ్రామం వైపు వెళ్తున్నాడని తెలిపాడు. ఈ సమయంలో వాహన తనిఖీ నిర్వహిస్తున్న పోలీస్ బృందం అతడిని పట్టుకుని, అతని వద్ద ఉన్న (03) చిన్న టెర్మిన్ డ్రగ్ బాటిళ్లు గుర్తించారు. అలాగే %ూ–01–జూ%–8866 హెూండా డి యో స్కూటీను కూడా స్వాధీ నం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని ఆదిలాబాద్ %×% టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, నేరమైన విషయమై విచారిం చగా నేరాన్ని అంగీకరించడం జరిగిందని తెలిపారు. మెడికల్ షాప్ యజమానులు మరియు ఆసుపత్రి యాజమాన్యాలు మత్తు పదార్థాలు డ్రగ్స్ పై ఖచ్చితమైన పర్యవేక్షణను కలిగి ఉండాలని తెలిపారు. బహిరంగ మార్కెట్లో ప్రజలకు అనుమతులు లేకుండా డ్రగ్స్ అందుబాటులోకి రావడం వల్ల యువత డ్రగ్స్ కు బానిసై జీవితాలను కోల్పోవడం జరుగుతుందని, ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చ రించారు. డిఎం అండ్ హెచ్ ఓ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ యువత ఎక్కువసేపు గేమింగ్ ఆడటానికి మరియు మత్తులో ఉండడానికి ఇలాంటి డ్రగ్స్ ను వినియోగిస్తారని వాటి వినియోగం శరీరానికి అనారోగ్యం మరియు చట్టప్రకారం నేరంగా పరిగణించబడుతుంది అని తెలిపారు. ఈ పత్రిక సమావేశంలో అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తో పాటు డిఎం అండ్ హెచ్ ఓ నరేందర్ రాథోడ్, ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం

## భూబారతి రెవిన్యూ సదస్సులో రైతుల అన్ని సమస్యలకు పరిష్కారం

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 12** భూభారతి రెవిన్యూ సదస్సులలో అన్ని సమస్య లకు పరిష్కారం లభిస్తుందని బజార్ హత్నూర్ డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. గురువారం రోజు బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు వారికి ఉన్న ప్రతీ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించాలని, తహసీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యేవాటిని ఇక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. మా పరిధిలో పరిష్కారం కానీ వాటికీ పై అధికారులకి నివేదించి వారి ఆదేశాల మేరకు సమస్య లు తెరుస్తామన్నారు.వరాసతు, సాధాబైనామా, భూ పంపకాలు, వారసుల పట్టాలు, భుదాన్, సీలింగ్ తదితర మొదలయినా వాటికీ సంబంధం గల సమస్యలు, రైతుల చేళ్లకు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న దరఖాస్తులు ఇవ్వాలన్నారు.ఈ రోజు కొనసాగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పలువురు రైతులు మండల కేంద్రంలో(35) ఏసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో (9) దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్, డి టీ పవార్ హీరాలాల్, ఆర్ ఐ లు నూర్ సింగ్,మహేందర్లు, కార్యాలయ అధికారులు రమేష్, సంజీవ్,ఆశతాయి,వ్యవసాయ విస్తరణ అధికారులు, సంతోష్. పంచాయతీ కార్యదర్శి సునీల్ రెడ్డి. మరియు నాయ కులు.మాజీ జెడ్పిటిసి మల్లెపూల నరసయ్య.మండల్ కన్వీనర్ జల్కే పాండూరంగ్ పలువురు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పండగల పునః ప్రారంభం

## పాఠశాల తోరణాలతో అలంకరణ పండితులచే గాయత్రి యజ్ఞం

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 12** ఈ విద్యా సంవత్సరం గురువారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల పునః ప్రారంభం పండగల గాయత్రి యజ్ఞం పూజ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముత్యపు నాగనాథ్ శ్రీమతి పద్మ గాయత్రి యజ్ఞం పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సభ్యులు కాటి పెల్లి నారాయణరెడ్డి.పాల్గొన్నారు.సమితి అధ్యక్షులు చట్ల ఉత్తం. పాఠశాల ఉపాధ్యక్షులు శంకర్.కార్యదర్శి రాజన్న. ప్రధానఆచార్యులు వొర్నీ వెంకటరమణ.ఆచార్య బృందం. పోషకులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మరియు ఆయా ప్రభుత్వ ప్రాథమిక. ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు వినూత్న రీతిలో పాఠశాలలను అలంకరించి. విద్యాసంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల సూచనలతో పాటు ఉపాధ్యాయుల్లో ఉన్న ఉత్సాహంతో ఆకట్టుకునేలా పాఠశాలలను అలంకరణ చేశారు. రంగురంగుల ముగ్గులు వేసి విద్యార్థులకు ఆనందం కలిగేలా రూపొందించారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సర పూనఃప్రారంభం పాఠశాలలు ప్రారంభించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.



# నూతన విత్తన చట్టం రూపకల్పనకు కృషి

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** నూతన విత్తన చట్టం –2025 రూపకల్పనలో రైతుల సూచన లు తీసుకొని త్వరలో అమలు లోకి వచ్చేలా చర్యలు చేపడ తామని తెలంగాణ విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డితో కలిసి తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన నూతన విత్త న చట్టం–2025 ముసాయిదా తయారి కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, జిల్లాకు చెం దిన వ్యవసాయ శాఖ అధికా రులు, సీడ్ ఆర్గనైజర్లు, విత్తన కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, రైతుల అభిప్రాయ సేకరణ కా ర్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చి త్తశుద్ధి ఈవిత్తన చట్టం ముసా యిదా కమిటీని ఏర్పాటు చే యడంతో అర్థం చేసుకోవచ్చు ని తెలిపారు. అందరి సూచన లు, సలహాలు పరిగణలోకి తీ సుకుని విత్తన చట్టం ఏర్పాటు కు కృషి చేస్తామని తెలిపారు.






# మతసామరస్యాన్ని చెడగొట్టేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు

## వాట్సప్ గ్రూపు అడ్మిన్లు, వాట్సాప్‌లలో ఫార్వర్డ్ చేసే వ్య క్తులు జాగ్రత్తలు పాటించాలి

## చర్చి వీడియో వైరల్ చేసిన బండారి సంతోష్‌పై కేసు నమోదు

## ఇలాంటి వీడియోలను వైరల్ చేసిన, ఫార్వర్డ్ చేసిన గ్రూపు అడ్మిన్ లపై ఫార్వర్డ్ చేసిన వా రిపై కేసులు నమోదు చేస్తాం

## ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** మతసామరస్యాన్ని చెడగొట్టే లా వ్యవహరించిన వారిపై కఠి న చర్యలు తీసుకుంటామని ఆ దిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సు నీల్ కుమార్ తెలియజేశారు. గురు వారం పట్టణంలోని ఒక చర్చి విషయంలో బండారి సం తోష్ అనే వ్యక్తి కావాలని వా ట్సాప్ గ్రూపులలో సున్నితమై న అంశాలను ఫార్వర్డ్ చేస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టే లా వ్యవహరించిన కారణంగా అతనిపై ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వాట్సా ప్ గ్రూప్ లో యజమానులు, అడ్మిన్లు, ఫార్వర్డ్ చేసే వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని, ఎ లాంటి అనవసర విషయాల ను, మతసామరస్యాన్ని చెడ గొట్టేలా ఉన్న అంశాలను ఫా ర్వర్డ్ చేయకూడదని తెలిపా రు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వాట్సప్ గ్రూపు అడ్మిన్ లపై, ఫార్వర్డ్ చేసిన వారిపై కే సులు నమోదు చేయ బడతా యని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పో లీసు యంత్రాంగం పనిచే స్తుం దని, వాటిని కొట్టేలా వ్యవ హ రించిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడతాయని హెచ్చరిం చారు.



## పిడుగుపాటుకు గురైన మృత దేహాలను పరిశీలించి, క్షతగాత్రులను పరామర్శించిన అత్రం సుగుణక్క,బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని పలు మండలాల్లో గురువారం పిడుగుపాటుతో పలువురు మృతి చెందగా ప లువురికి తీవ్ర గాయాలయ్యా యి. ఈ విషయం తెలుసుకు న్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇం చార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి చే రుకొని క్షతగాత్రులను పరామ ర్శించారు. బాధితులకు మెరు గైన వైద్యం అందేలా చూడాల ని, అవసరం అనుకుంటే హైద రాబాద్ రిఫర్ చేయాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను సు గుణక్క కోరారు. అనంతరం మార్చురీలో ఉన్న మృతదేహా లను పరిశీలించారు. మృతదే హాలకు త్వరగా పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామాలకు పం పేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసులకు, వైద్య సిబ్బందికి సూచించారు. ఈ ఘటనపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, త నకు ఆసుపత్రికి వెళ్లి ఏర్పాట్లు చూడాలని ఆదేశించినట్లు సు గుణక్క పేర్కొన్నారు. గాది గూడ మండలం పిప్రి గ్రామం లో పడిన పిడుగుపాటుకు వ్య వసాయ పనులు చేస్తున్న నలు గురు మృతి చెందగా, పలువు రికి తీవ్ర గాయాలయ్యాయి, బేల మండలం సోన్ కాస్ గ్రామంలో ఇద్దరు మృతి చెందా గా ఒకరికి తీవ్ర గాయాలయ్యా యి, ఉట్నూర్ మండలం కు మ్మరితాండాలో పిడుగుపాటు కు ముగ్గురికి తీవ్ర గాయాలైన ట్లు సంబంధిత పోలీసులు, అ ధికారులు పేర్కొన్నారు. సుగు ణక్క వెంట టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మావల, గుడిహత్నూర్ మండ లాల అధ్యక్షులు ధర్మపురి చం ద్రశేఖర్, మల్యాల కరుణాకర్, మావల వైస్ ఎంపీపీ అట్ల గోవ ర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకు లు నలిమెల నవీన్ రెడ్డి, కుదు రుపాక సురేష్, పరత్వాగ్ విశా ల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

### మాదారం ఎస్ఐ సౌజన్య



**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ సందర్భంగా మాదారం ఎస్సై సౌజన్య మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

# ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం

**బెల్లంపల్లి, జూన్ 12(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పున ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఇచ్చినటువంటి వేసవి సెలవులను ముగించుకొని గురువారం నాడు పాఠశాలను తెరిచారు ఇందులో భాగంగా పాఠశాలలో రంగురంగుల ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరించి పిల్లల నుదుటన బొట్టు పెట్టి అక్షింతలు జల్లి పుష్పగుచ్చములను చేతికి అందించి విద్యార్థులను ఆహ్లాదకరంగా పాఠశాలకు ఆహ్వానించారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం**

అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి మాట్లాడారు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా నేడు పాఠశాలకు వచ్చినటువంటి నూతన గ్రీన్ కలర్ బోర్డులను చైర్మన్ తోకల వనిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినట్లు తెలిపారు. మరియు ప్రభుత్వ బడులలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్ మరియు ఉచిత పాఠ్య పుస్తకములు పిల్లలకు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు నైతిక విలువలతో పాటు మనో ధైర్యంతో మంచి విద్యాబుద్ధులతో కూడిన చదువును పొందగలరని సూచించారు ప్రభుత్వ బడులలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు గవర్నమెంట్ బడిలో చదువుకున్న వారేనని ఎంతో నైపుణ్యంతో ఉద్యోగంలోకి వచ్చారని పిల్లల పట్ల స్నేహభావంతో ఒత్తిడి లేని చదువును బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు మొగ్గుచూపకుండా ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి వారికి మంచి విద్యాబుద్ధులను అందించే విధంగా సహకరించాలని తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయురాలు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి , ఉపాధ్యాయులు కె జ్యోతి, ఎ సునీల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, అంగన్వాడి టీచర్ పద్మ, గాదర్ల తిరుమల, తోకల శ్యామల, సత్యమ్మ, ఎగ్గే రవీన, కాట్నం అనుష, కుంటం మల్లయ్య పాల్గొన్నారు.





## విద్యార్థులు చదువులో ముందంజలో ఉండాలి

**బెల్లంపల్లి, జూన్ 12(ప్రజాజ్యోతి)** కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు గురువారం సీఐ కుమార్ స్వామి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సృజనా నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై కృష్ణ, ఎంఈఓ రాము, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.



## మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు తెలిపిన కళాకారులు

**బెల్లంపల్లి, జూన్ 12(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి ని గురువారం హైదరాబాద్ సోమాజిగూడ లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగ కలసి ఘనంగా సన్మానించిన మంచిర్యాల జిల్లా నృత్య కళాకారులు.. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ప్రజలను ఏకతాటిపైకి తేవడంతో పాటు సమాజంలో చైతన్యాన్ని తీసుకురావడంలో కళారూపాలు కీలక పాత్ర పోషిస్తాయని, సమాజాన్ని తట్టిలేపే శక్తి కవులు, కళాకారులు, సాహితీవేత్తలకే ఉందని, మీ రచనలు, పాటలు, ప్రదర్శనలు ప్రజలను ఆలోచింపజేస్తాయని వెల్లడించారు. ప్రభుత్వ సహాయసాకారాలు ఎప్పుడు ఉంటాయని భరోసానిచ్చారు. నిరుద్యోగ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్, తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాన్ల మధుకర్ మరియు సభ్యులు రామగిరి అర్జున్, అడ్లగురి లక్ష్మణ్, ఎల్పుల రమేష్ బాబు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం ధ్యేయంగా పేదల ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

**వాంకిడి, జూన్ 12 ( ప్రజా జ్యోతి )** వాంకిడి మండలంలోని బెండరా ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందజేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ గురువారం రోజున కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లో నీ బెండర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసి అనంతరం భూమి పూజ చేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ గఅనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండో కార్ అనిల్,బెండర గ్రామ అధ్యక్షులు వాడై పాండు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉష,ఇందిరమ్మ కమిటి సభ్యులు గణేష్ గారు,గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## జైనూర్ ఓ కే జి ఎస్ పాఠశాల విద్యార్థి సైనిక్ పాఠశాలకు ఎంపిక



**జైనూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** జైనూర్ మండల కేంద్రంలోని ఉస్మాన్ కేరళ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు చదివిన లకవత్ హర్షవర్ధన్ %ూ/ూ% లకవత్ భీంరావ్ సైనిక్ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జమీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయానికి తమ పాఠశాల ఎంచుకున్న విద్యా ప్రణాళిక కారణం అని, తెలిపారు ఇప్పటి వరకు మా పాఠశాల నుంచి, 4నలుగురు విద్యార్థులు సైనిక్, 4 నలుగురు విద్యార్థులు నవోదయ, పాఠశాలలకు ఎంపిక అయ్యారు

**పాఠశాల ప్రిన్సిపాల్ జమిల్ :**

◆ విద్యార్థుల ఎంపికకు తోడ్పడిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు. తెల్పుతున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా ప్రోత్స హించాలని, నాణ్యమైన విద్య అందే విధంగా చూడాలని కోరారు.

**విద్యార్థి తల్లి శ్రీదేవి:**

◆ మా బాబు ని సైనిక్ పాఠశాల లో సిటు రావడంతో చాలా సంతోషం అని హర్షం వ్యక్తం చేశారు. జైనూర్ ఓకే జి ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ గారికి, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి

### జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి.ప్రవీణ్ కుమార్

**వాంకిడి, జూన్ 12( ప్రజా జ్యోతి)** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి. ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం వాంకిడి మండలంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల, అర్జుగూడ లో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి %ఐ% అంతర్జాతీయ కార్మిక సంస్థ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రతి ఏటా జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి విద్యను పొందాలని సూచించారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త బి.శారద మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్య నేరమని, బాల కార్మిక నిర్మూలన వ్యవస్థకు అందరు కృషి చేయాలని, బాలలందరూ బడిలోనే ఉండాలని,



బాలలేవరినీ పనులకు పంపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ బాయి,పంచాయతీ కార్యదర్శి శివ,అంగన్వాడీ సూపర్ వైజర్లు కుమారి,లత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్యారాణి, జిల్లామహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రాణి,సాగర్,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పీతాంబర్, అంగన్వాడీ టీచర్స్ సారిక,లలిత తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తూకం వేయని ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లు కప్పి రక్షించాలని తెలిపారు ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం తడిసి నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులకు సూచించారు కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్ కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులు పాల్గొన్నారు



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మందమర్రి, జూన్ 12 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోనీ గాంధీ నగర్ బస్తీలో పేకాట స్థావరం పై పట్టణ ఎస్సై రాజశేఖర్ నేతృత్వంలో గురువారం దాడి ఇద్దరినీ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ గాంధీ నగర్ బస్తీలోనీ ఓ ఇంట్లో పెకాట ఆడుతున్నట్లు సమచారం రావడంతో సిఐ శశిధర్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురిలో జూకంటి సాగర్, నెల్లూరు నాగరాజులను అరెస్ట్ చేసినట్లు మరో ముగ్గురు బాకం రవి, సంతోష్, సురేష్ పారిపోయినట్లు వారి కోసం పోలీసులు గాలిస్తున్నారనీ తెలిపారు. పెట్టుబడిన వ్యక్తుల నుండి 9,400 రూపాయలు, మూడు చరవాణిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై రాజశేఖర్ వెంట సిబ్బంది మాజిద్ ఖాన్, కానిస్టేబుల్లు మహేష్, రాకేష్, కృష్ణ, చిరంజీవి, శ్రీనివాస్ లు ఉన్నారు.



## చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను సోషల్ మీడియాలో ప్రసారం చేసిన వ్యక్తికి రిమాండ్

**సిర్పూర్ టి(ప్రజాజ్యోతి) జూన్ 13** సిర్పూర్(టి)మండలంలోని బెంగాలీ క్యాంపు కు చెందిన అలోక్బాల అనే వ్యక్తి 2024 సంవత్సరం నుండి చిన్న పిల్లలకు సంబంధించిన పోర్నోగ్రఫీ వీడియోలను చూడడం మరియు ప్రసారం చేయడం జరిగింది. ఇట్టి విషయంలో ఢిల్లీలోని నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో వారు అట్టి సమాచారాన్ని సేకరించి గౌరవ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ గారి ద్వారా సిర్పూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా అట్టి సమాచారాన్ని ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా సిఐ కౌటాల ముత్యం రమేష్ గారు నిందితున్ని ఈరోజు అతనిఇంటి వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది. నేరస్థుడు గతంలో కూడా ఇదే తరహా నేరానికి పాల్పడి అరెస్ట్ కావడం జరిగింది. నేరస్థుడు రెండవసారి అటువంటి నేరమే చేసినందున గురువారం రోజు అతనికి జుడియేషియల్ కస్టడీ విధించవలసిందిగా మెజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేయడం జరుగుతుంది.. కావున ప్రజలు మరియు యువకులు ఎట్టి పరిస్థితుల్లో కూడా చిన్న పిల్లలకు సంబంధించిన పోర్నోగ్రఫీ వీడియోలను చూడడం కానీ ప్రసారం చేయడం కానీ నేరం కావున ఎవరు కూడ పైన తెలిపిన నేరలలో పాల్గొనకూడదు అని పోలీస్ వారు కోరినారు.



## జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి** ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు గురువారం పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు మండల విద్యాశాఖ అధికారి సుభాష్ అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థు మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డీవో

### ప్రజల భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడానికే భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు : ఆర్డీవో రత్నకళ్యాణి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్12 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి గురువారం నిర్మల్ గ్రామీణ మండలంలోని ఎల్లపల్లి, లక్ష్మణచందా మండలాల్లో నిర్వహిస్తున్న భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రజల భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడానికే భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు పూర్తి స్థాయిలో పాల్గొని తమ సమస్యలను అధికారులు ముందుంచాలని, అధికారులు కూడా బాధ్యతతో స్పందించి పరిష్కారం కల్పించాలన్నారు. సదస్సులు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు సంతోష్, సరిత, ఆర్ఐ విజయ్‌కుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.